జై శ్రీమన్నారాయణ

STATUE OF EQUALITY

# 05
NOV- 2024



## శ్రీ కోదండ రామచంద్ర స్వామికి
## 31వ సహస్ర కలశాభిషేకము

వివరములకు - 7382046888, 7901422022 | statueofequality.org | chinnajeeyar.org

జై శ్రీమన్నారాయణ



పరమహంస పరివ్రాజకులు

శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి

# తిరునక్షత్ర మహోత్సవము

తేది : 01-11-2024 నుండి 05-11-2024 వరకు

భగవద్బంధువులకు శుభాహ్వానము

వేదిక : జీవా క్యాంపస్, శ్రీరామనగరము, ముచ్చింతల్, శంషాబాద్, హైదరాబాద్, తెలంగాణ - 509325

జై శ్రీమన్నారాయణ

STATUE OF EQUALITY

# श्रीराम श्रीराम श्रीराम श्रीराम श्रीराम

మనందరినీ సృష్టించిన దైవం, మనం ఎలా జీవించాలో కూడా తెలుపుతూ శాస్త్రాన్ని ఇచ్చింది. మన బుద్ధితో శాస్త్రార్థాలు తెలుసుకోలేమని సాక్షాత్తు భగవంతుడే శాస్త్రపాణిగా ఆచార్య అవతారాన్ని ధరించాడు. "ఆచార్యస్తు స్వయం విష్ణుః" గురువు సాక్షాత్తు ఆ శ్రీమన్నారాయణుడే... సంశయము లేదని శాస్త్రాలు తెలియచేశాయి. ఉత్తమ గురువును ఆశ్రయిస్తే ఇహ పర సంపదలే కాక యోగులకు దుర్లభమైన విష్ణుపథాన్ని కూడా ఇవ్వగలరని "ప్రయచ్ఛతి గురుః ప్రీతో వైకుంఠం యోగి దుర్లభమ్" అని మన గ్రంథాలు తెలియచేస్తున్నాయి.

జగదాచార్యులైన శ్రీరామానుజులు మొదలుకొని మన **శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్ స్వామివారి** వరకు ఆ గురుపరంపర చరితలు వింటున్నాము. ఈ ఘోరకలిలో మనందరినీ ఉద్ధరించడానికి ఆ గురు పరంపర మూర్తీభవించి ఆశ్వయుజ అమావాస్య చీకటి రాత్రికి దీపాల వెలుగులు నింపుతూ ఈ సంసార సముద్రంలో ఓ స్వాతిముత్యమై ప్రపంచమంతా పర్యటిస్తూ లక్షలకొద్ది భక్తులను సమాజ సేవకులుగా అందించింది.

ఆ స్వాతిముత్యము **శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామిగా** అవతరించి ఆరు దశాబ్దాలు నిండాయి. శ్రీవైష్ణవ సంప్రదాయ స్వాములలో 45 చాతుర్మాస్య వ్రతాలు చేసిన మహనీయులు మన శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామివారే... మన ఆచార్యులు నిర్వహించిన ఆధ్యాత్మిక, సామాజిక సేవలు మన దేశాధినేతచే వారిని **" పద్మ భూషణులు"** గా చేసాయి. అంతటి గొప్ప ఆచార్యుల తిరునక్షత్ర మహోత్సవాన్ని 1-11-2024 ఆరంభించి, వారి ఆరాధ్య దైవానికి **"31" వ** సహస్ర కలశాభిషేకం 5-11-2024 వరకు మన శ్రీరామ నగరంలో 108 దివ్యక్షేత్రాల మధ్య సమతామూర్తి సాన్నిధ్యంలో వైభవంగా జరుపుదాం! రండి!



జై శ్రీమన్నారాయణ

STATUE OF EQUALITY

## కార్యక్రమ వివరాలు

| | |
|---|---|
| 1-11-2024 | ఉ॥ తిరునక్షత్ర మహోత్సవము, జీయర్ పురస్కార సభ<br>సా॥ 6.00 గం॥లకు ఆలయ మర్యాదలు |
| 2-11-2024 | ఉ॥ 8.00 గం॥లకు తీర్థగోష్ఠి,<br>ఉ॥ 10.00 గం॥లకు కీర్తయ కేశవం, (అన్ని భజన సమాజాలచే)<br>సా॥ చిన్నారులచే నృత్య నివేదన. |
| 3-11-2024 | ఉ॥ 7.30 గం॥లకు తీర్థగోష్ఠి<br>వేదసభ - మన ప్రాచీన, నవీన విద్యార్థులచే.<br>ఉ॥ 10.00 గం॥లకు మంగళాశాసనము (ఉభయదారులకు)<br>సా॥ 5.00 గం॥లకు గానహేల. |
| 4-11-2024 | ఉ॥ 7.30 గం॥లకు తీర్థగోష్ఠి<br>ఉ॥ 10.00 గం॥లకు మంగళాశాసనము (కార్యకర్తలకు)<br>సా॥ సహస్ర కలశాభిషేక మహోత్సవమునకు అంకురార్పణ |
| 5-11-2024 | ఉ॥ 7.30 గం॥లకు మంగళాశాసనము<br>ఉ॥ 9.00 గం॥ల నుండి మన ఆచార్యుల ఆరాధ్యదైవం<br>కోదండ రామచంద్రునికి సహస్ర కలశాభిషేక మహోత్సవము |

01-11-2024 ఉ॥ 09:00 ల నుండి

## జీయర్ పురస్కార ప్రదానము

### జీయర్ పురస్కార గ్రహీత

**పేరు: శ్రీమాన్ ఖగేంద్రాచార్య సువేదీ శుక్ల యజుర్వేద సలక్షణ ఘనపాఠీ**

వీరు పొందిన బిరుదములు కొన్ని

1. వేద జ్యోతి పురస్కారం, 2. శుక్లయజుర్వేద ద్యుమణి
3. కంచి కామకోటి పీఠ అరవింద స్మారక పురస్కారం,

### విద్వన్మణి సత్కార గ్రహీత

**పేరు: డా॥ శ్రీమాన్ బేతవోలు రామబ్రహ్మం**

వీరు పొందిన బిరుదములు కొన్ని

1. ప్రతిభావైజయన్తిక, 2. వాచస్పతి, 3. సర్వరాయ సాహిత్య పురస్కారము,

తిరునక్షత్ర సందర్భంగా గురుదక్షిణ సమర్పించదలచిన వారు క్రింది అకౌంట్ నంబర్ నకు మీ కైంకర్యమును చేర్చగలరు.

A/c No. 209710100028128, IFS Code: UBIN0820971

శ్రీమతే నారాయణాయ నమః    జై శ్రీమన్నారాయణ    శ్రీమతే రామానుజాయ నమః

STATUE OF EQUALITY

# జీయర్ పురస్కార ప్రదానము - 2024

## 01-11-2024 ఉ॥ 9:00 గం॥ల నుండి

" వేదో2ఖిలో ధర్మమూలమ్ " మానవజన్మను సార్ధకం చేసుకోవడానికి ఆచరించవలసిన కర్తవ్యాలను ఆదేశించే ప్రమాణము వేదరాశి. దీనిని అపౌరుషేయ శబ్దరాశిగ ఋషులు, మునులు, ప్రసిద్ధులైన ఆచార్యులందరూ అంగీకరించారు. వేదాధ్యయన పరంపర అనాదిగ కొనసాగుతూ వస్తోంది. వేదవ్యాసుల వారి కాలానికి 1131 శాఖలుగ ఉండే ఈ అలౌకిక శబ్దరాశి ప్రస్తుతం 10శాఖలుగ మాత్రమే లభిస్తోంది. మిగిలిన శాఖలు చదువు కొనేవారు లేకపోవడం వల్ల లోపించి పోయాయి.

లభించే వేదభాగాన్నైనా అధ్యయనం చేసే పండితులను ప్రోత్సహిస్తూ రక్షించుకోవాలనే సంకల్పంతో జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్టు ద్వారా " జీయర్ ఎవార్డ్ " అనే పురస్కార ప్రదానము 1994లో ఆరంభమైంది. లభించే 10శాఖలలో ఏదో ఒక శాఖను క్షుణ్ణంగ అధ్యయనం చేసి, దానితో పాటు ఏదైనా ఒక శాస్త్రాన్ని నేర్చి ప్రచార ప్రసారాలు చేసే ఒక పండితున్నైనా సత్కరించు కోవడం, అవకాశము లభిస్తే ఇద్దరినైనా సమ్మానించడం, ఈ కార్యక్రమ లక్ష్యం.

దీనిని మన ఆచార్యులైన శ్రీమద్ వేదమార్గ ప్రతిష్ఠాపనాచార్యులు, కీర్తిమూర్తులూ అపర రామానుజులు అయిన మన శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్ స్వామివారి పేర దీపావళీ పర్వదినాన సమర్పించడం 1994వ సం॥ నుండి ఆనవాయితిగా వస్తోంది. ఇంతవరకు వివిధ వేద శాఖలలో కృతపరిశ్రములైన 33 మంది విద్వాంసులను జీయర్ పురస్కారముతో సత్కరించే భాగ్యాన్ని 'జెట్' సంస్థ పొందింది. వారి వివరాలు సంక్షిప్తంగ ఇక్కడ పొందుపరుస్తున్నాం.

| సం॥ | పేర్లు | సం॥ | పేర్లు |
|---|---|---|---|
| 1994 | బ్రహ్మ శ్రీ రేమెళ్ళ సూర్య ప్రకాశ శాస్త్రి - రాజమహేంద్రి | 2014 | శ్రీమాన్ డా॥ పి. రామానుజన్ స్వామి - బెంగుళూరు |
| 1995 | శ్రీ ఉ.వే.ప్ర. అగ్నిహోత్రం రామానుజ తాతాచార్య స్వామి, కుంభకోణం | 2014 | శ్రీ ఉ.వే. కొడిచర్ల పాండురంగాచార్య స్వామి - హైదరాబాద్ |
| 1996 | శ్రీ ఉ.వే.ప్ర. నావల్పాక్కం దేవనాథ తాతాచార్య స్వామి - చెన్నై | 2014 | 'ఋగ్వేదరత్నం' ఉ.వే. శ్రీమాన్ కొ. కాలమేఘ అయ్యంగార్ స్వామి - తిరుమోగూర్ |
| 1997 | బ్రహ్మ శ్రీ సన్నిధానం లక్ష్మీనారాయణమూర్తి అవధాని- ద్వారకా తిరుమల | 2015 | బ్రహ్మశ్రీ ఆర్. వేంకటరామన్ - హైదరాబాద్ |
| 2000 | బ్రహ్మశ్రీ శ్రీరామచంద్రత్ర్యంబకజోషి- నాసిక్ | 2015 | శ్రీమాన్ ఉ.వే.ప్ర. సందుగుల రాఘవాచార్య సలక్షణ ఘనపాఠి - హైదరాబాద్ |
| 2001 | శ్రీ ఉ.వే.ప్ర.ఏ.యన్. వేకటనాథన్ స్వామి - మైసూర్ | 2016 | బ్రహ్మశ్రీ యస్. గురునాథ ఘనపాఠి - చెన్నై |
| 2002 | బ్రహ్మశ్రీ శ్రీరామమూర్తి అవధాని - తిరుపతి | 2017 | బ్రహ్మశ్రీ విజయరాఘవ శాస్త్రి ఘనపాఠి - తమిళనాడు |
| 2003 | శ్రీ ఉ.వే.ప్ర కృష్ణ రామానుజ తాతాచార్యస్వామి. మైసూర్ | 2018 | బ్రహ్మశ్రీ గుళ్ళపల్లి సీతారామచంద్రమూర్తి ఘనపాఠి - రాజమహేంద్రి |
| 2004 | బ్రహ్మశ్రీ కే. చంద్రశేఖర ఘనపాఠి - తిరుపతి | 2019 | బ్రహ్మశ్రీ మద్దులపల్లి సూర్యనారాయణ ఘనపాఠి - తిరుపతి |
| 2005 | బ్రహ్మశ్రీ గుళ్ళపల్లి ఆంజనేయ ఘనపాఠి - ఐరగవరం | 2019 | శ్రీ ఉ.వే.ప్ర. కరి పురుషోత్తమాచార్యులు ఘనపాఠి - తిరుపతి |
| 2006 | బ్రహ్మశ్రీ తంగిరాల బాలగంగాధర శర్మ ఘనపాఠి - కపిలేశ్వరపురం | 2020 | బ్రహ్మశ్రీ మాడుగుల మాణిక్య సోమయాజులు - సిద్ధిపేట |
| 2007 | బ్రహ్మశ్రీ దెందుకూరి అగ్నిహోత్ర ఘనపాఠి - విజయవాడ | 2020 | బ్రహ్మశ్రీ చింతపల్లి ఆంజనేయ ఘనపాఠి - విజయవాడ |
| 2008 | బ్రహ్మశ్రీ విష్ణుభట్ల సుబ్రహ్మణ్యశాస్త్రి ఘనపాఠి - సికింద్రాబాద్ | 2021 | బ్రహ్మశ్రీ గోపాల ప్రసాద శర్మ - వారణాసి |
| 2009 | బ్రహ్మశ్రీ గుళ్లపల్లి వేంకటనారాయణ ఘనపాఠి - విజయవాడ | 2022 | శ్రీమాన్ శ్రీ ఉ.వే. ఒరగడం విళాంబి లక్ష్మీనరసింహన్ చెన్నై |
| 2011 | బ్రహ్మశ్రీ పరమేశ్వర దీక్షితర్ - చిదంబరం | 2023 | శ్రీమాన్ మోడేకుర్తి సంతోష్ కుమారాచార్యులు సలక్షణ ఘనపాఠి - విజయనగరం |
| 2012 | బ్రహ్మశ్రీ విశ్వనాథ గోపాలకృష్ణ శాస్త్రి - రాజమహేంద్రి | 2023 | శ్రీమాన్ రావూరి లీలాశుక మనోజ్ సలక్షణ ఘనపాఠి - మంగళగిరి |
| 2013 | బ్రహ్మశ్రీ డా.ఆర్. కృష్ణమూర్తి శాస్త్రి - చెన్నై | | |

ఈ క్రోధినామ సంవత్సరంలో ఈ పురస్కారాన్ని జెట్, వేదవిద్యాలయములోనే విద్యాభ్యాసం చేసి, శుక్ల యజుర్వేద కాణ్వశాఖలో ఘనాన్తం పూర్తిచేయడంతో పాటు శాస్త్రాన్ని అధ్యయనం చేసి, ఎందరినో విద్యార్థులను కూడా వేదపండితులుగ తయారు చేస్తున్న నేపాలు దేశానికి చెందిన వైష్ణవ పరంపరలో లబ్ధ ప్రతిష్ఠులైన శ్రీమాన్ సువేదీ ఖగేంద్రాచార్యులకు సమర్పించాలని నిర్ణయించింది. వారి వివరాలు సంక్షిప్తంగా...

ఆహ్వానించువారు ఉభయవేదాంత ఆచార్యపీఠం, జీయర్ అనుబంధ సంస్థలు

శ్రీమతే నారాయణాయ నమః    జై శ్రీమన్నారాయణ    శ్రీమతే రామానుజాయ నమః

STATUE OF EQUALITY

# జీయర్ పురస్కారము



## పేరు :- శ్రీమాన్ ఖగేంద్రాచార్య సువేదీ శుక్ల యజుర్వేద సలక్షణ ఘనపాఠీ

జననీ జనకులు :- మన్దిరా మాధవి, ఫణీన్ద్ర ప్రపన్నాచార్య.

జన్మస్థానము :- దమక్, ఝాపా జిల్లా, నేపాల్.

భార్య పిల్లలు :- శ్రీలక్ష్మీ వేంకట శ్రేయాన్, శ్రీక్షిత, శ్రీకృతి

విద్యాగురువులు :- క్రమాన్తం వరకు :- జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్టు విద్యాలయంలో శ్రీమాన్ R.V.S.V.P వరదన్ స్వామి.
ఘనాన్తము :- శ్రీమాన్ కె.వి శేషాద్రి ఘనపాఠి, తిరుపతి.


ఇతర గ్రంథములు :- శ్రీయాజ్ఞవల్క్యశిక్షా, వర్ణరత్న ప్రదీపికాశిక్షా, వాజసనేయ ప్రాతిశాఖ్యం.

అధ్యాపనం:- 2009 నుండి 2015 వరకు - శ్రీ వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయము, తిరుపతి.
2015 నుండి 2019 వరకు తపస్ ట్రస్టు, చెన్నై, తదుపరి - స్వగ్రుహంలోనే...

బిరుదులు కొన్ని :- 1. వేద జ్యోతి పురస్కారం, 2.శుక్లయజుర్వేద ద్యుమణి,
3. కంచిపీఠ అరవిందస్మారక పురస్కారం.

ప్రస్తుతం :- శ్రీ చిన్న జీయర్ స్వామివారి సోమశిలలో ఉంటూ వేదగ్రంథ ప్రకాశము.

ఈ ఏడాది విశేషించి లౌకిక శాస్త్రంలో భూరి పరిశ్రమ చేసిన మరొక మహానుభావులను కూడ "విద్వన్మణి" బిరుదంతో సత్కరించుకోవడం 'జెట్' సౌభాగ్యంగ భావిస్తోంది. వారి సంక్షిప్త పరిచయం...



## "విద్వన్మణి" సత్కార గ్రహీత

## పేరు :- డా॥ శ్రీమాన్ బేతవోలు రామబ్రహ్మం

జన్మభూమి :- నల్లజర్ల, ప.గో జిల్లా, ఆంధ్రప్రదేశ్.

జనన కాలం:- 1948

విద్యాభ్యాసం:- కొవ్వూరు, ఆంధ్రగీర్వాణ విద్యాపీఠంలో భాష ప్రవీణ, తెలుగు, సంస్కృతాల్లో M.A, ఆంధ్ర విశ్వవిద్యాలయంలో Ph.D .

వృత్తి:- కేంద్రీయ విశ్వవిద్యాలయం నందు 40 సం॥ల అధ్యాపన, ప్రొఫెసర్ గా విశ్రాంతులైనారు.

అభినివేశం :- సంస్కృత ప్రాకృతాలలో వ్యాకరణం,అలంకారశాస్త్రం, ప్రాచీనాంధ్ర ప్రబంధాల అధ్యయనం

రచనలు:- శృంగార శ్రీకంఠము, ఆధునిక వేమన శతకము, యశోధర, వ్యాసగౌతమి, శాకున్తలం, సౌందరానన్దం, వ్యాస పీఠిక, శ్రీమద్రామాయణం, శ్రీదత్తాత్రేయ గురుచరితము, శ్రీద్వారకా తిరుమల, అనేవి వీరి రచనలు.

విశిష్ట సేవలు:- జీవా ద్వారా ఉత్తరరామాయణం, విష్ణు పురాణాలకు, తెలుగు వ్యాఖ్యానం.

ఇతర రచనలు:- కావ్యతద్విమర్శలలో 16 గ్రంథాలు, 7 వ్యాఖ్యానాలు, ఎన్నోగ్రంథాలకు సంపాదకీయలు

బిరుదములు కొన్ని:- ప్రతిభావైజయన్తిక, వాచస్పతి, రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం,సర్వరాయ సాహిత్య పురస్కారము, కె. రాజమన్నార్ అవార్డు, సాహిత్య అకాడమీ ప్రైజ్, ప్రసిడెంట్ అవార్డు, అవధాని సుధాకర, ఆస్థాన కవి, స్వర్ణకంకణ బహూకృతి ( రెండు సార్లు), శ్రీ శివానందమూర్తి పురస్కారం, కేంద్ర సాహిత్య అకాడమీ భాషా సన్మానం.